హైదరాబాద్ ఆకాశావాణి కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 10-05-2025 సమయం 13.20 గంటలు

ముఖ్యాంశాలు

1. పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతు , ఉద్రిక్తతలను పెంచుతోందని , అందుకు అనుగుణంగానే మన దేశం స్పందించిందని విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలియజేశారు.

2. పాకిస్తాన్ సైన్యం దేశ పశ్చిమ సరిహద్దులపై వరుస దాడులకు పాల్పడుతోందని , డ్రోన్లు, క్షిపణులు, ఫైటర్ జెట్లు ప్రయోగిస్తూ భారత సైనిక సదుపాయాలపై దాడులు చేస్తోందని ఆర్మీ ప్రతినిధి కల్నల్ సోఫియా ఖురేషి తెలిపారు.

3. 72వ ఎడిషన్ మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి హైదరాబాద్ నగరం సిద్ధమైంది. ఈ సాయంత్రం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ ఉత్సవం జరగనుంది.

4. భారత సైన్యానికి మద్దుతుగా రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల్లో పూజలు చేయాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రజలను కోరారు.

**VIKRAM MISRI**

రెచ్చగొట్టే చర్యలు , ఉద్రిక్తతను పెంచే దృష్టిని పాకిస్తాన్ అవలంభిస్తోందని అందుకు అనుగుణంగానే మన దేశం స్పందించిందని విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలియజేశారు.

**సౌండ్ బైట్ ... విక్రమ్ మిస్రీ**

NSD

**PRESS – BRIEFING**

పాకిస్తాన్ సైన్యం మన దేశ పశ్చిమ సరిహద్దులపై వరుస దాడులకు పాల్పడుతోందని , డ్రోన్లు, దూరశ్రేణి ఆయుధాలు , ఫైటర్ జెట్లు ప్రయోగిస్తూ భారత సైనిక సదుపాయాలపై దాడులు చేస్తోందని సైన్యం ప్రతినిధి కల్నల్ సోఫియా ఖురేషి.. ఈరోజు ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. భారత్ అనేక ప్రమాదాలను తిప్పి కొట్టిందని , 26 కు పైగా స్థలాల్లో పాక్ గగనతలం నుంచి చొరబాటుకు ప్రయత్నించిందని ఆమె వివరించారు. గత అర్ధరాత్రి 1.40 నిమిషాలకు పంజాబ్ లోని వైమానిక కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని పాకిస్తాన్ ఆర్మీ హైస్పీడ్ క్షిపణులను ప్రయోగించిందని కూడా కల్నల్ సోఫియా తెలిపారు.

సౌండ్ బైట్ ... కల్నల్ సోఫియా

NSD

**OPERATION SINDOOR BRIEFING**

పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలను ధీటుగా ఎదుర్కొనేందుకే భారత సైనిక దళాలు , పాకిస్తాన్ సైనిక కేంద్రాలపై దాడులు చే శాయి. ఆ దేశపు సాంకేతిక సదుపాయాలు , కమాండ్ కంట్రోల్ కేంద్రం , రాడార్, ఆయుధాలపై దాడులు చేసింది., భారత యుద్ధ విమానాలు రఫికీ, మురాద్, చక్లాలా, రహీం యూర్ ఖాన్ లాంటి వాటిని లక్ష్యంగా చేసుకున్నాయి. ఆపరేషన్ సిందూర్ పై వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఢిల్లీలో విలేకరుల సమావేశంలో సైనిక చర్యలను వివరించారు. పరిస్థితిని ఇంకా జఠిలం చేసేలా పాకిస్తాన్ తన సైన్యాన్ని సరిహద్దుల దిశగా నడిపిస్తోందని ఆమె తెలిపారు. భారత సైనిక దళాలు సర్వసన్నద్ధంగా ఉన్నాయని , శత్రువుల చర్యలను సమర్ధంగా తిప్పికొడుతున్నాయని తెలిపారు. పసుల్ , సియాల్ కోట్ వైమానిక స్థావరాల్లోని రాడార్ లను మన దేశం లక్ష్యంగా చేసుకుందని చెప్పారు. పాకిస్తాన్ చర్యలకు గట్టి సమాధానం చెప్పేందుకు మన సైన్యం నిర్దేషిత మిలిటరి లక్ష్యాలపై మాత్రమే దాడి చేస్తోందని వ్యోమికా వివరించారు.

**సౌండ్ బైట్ ... వ్యోమికా సింగ్**

NSD

BREAK

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

తెలంగాణ - మిస్ వరల్డ్

అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య హైదరాబాద్ లో ఈ సాయంత్రం 72వ మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి రంగం సిద్ధం అయింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'తెలంగాణ జరూర్ ఆనా ' నినాదంతో నిర్వహిస్తున్న ఈ పోటీల ప్రా రంభోత్సవానికి గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం ముస్తాబయింది. దాదాపు 110 దేశాల ప్రతినిధులు ఇప్పటికే నగరానికి చేరుకుని రిహార్సల్స్ పూర్తి చేయగా , మన దేశానికి నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వెయ్యి మందికి పైగా అతిధులు, చిత్ర పరిశ్రమ ప్రముఖులు సెలబ్రిటీలు హాజరుకానున్నారు. 350 మంది పైగా కళాకారులు , దాదాపు రెండు గంటల పాటు చేసే విన్యాసాలు , కళా ప్రదర్శనలతో మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవం అలరించనుంది. మిస్ వరల్డ్ చరిత్రలో మొదటి సారి మన దేశం వరుసగా రెండు సంవత్సరాలు పోటీలను నిర్వహించడం ప్రత్యేకతగా నిలిచింది. సాంస్కృతిక, సామాజిక ప్రయోజనాల మేళవింపుగా , మూడు వారాల పాటు మిస్ వరల్డ్ వేడుకలు , కార్యక్రమాలు రాష్ట్రంలో జరుగనున్నాయి. మిస్ వ రల్డ్ పోటీదారులు రాష్ట్రంలోని వరంగల్ , పోచంపల్లి, బుద్ధవనం, యాదగిరిగుట్ట, మహబూబ్‌నగర్ ప్రాంతాల సాంస్కృతిక, చారిత్రాత్మక ప్రాంతాలను సందర్శిస్తారు. ఈ నెల 13న చార్మినార్, లాడ్ బజార్ దగ్గర హెరిటేజ్ వాక్ జరుగుతుంది. హైదరాబాద్ లోని AIG ఆసుపత్రిని, తెలంగాణ పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ని సందర్శించి ఆయా రంగాల్లో పర్యటకుల భద్రతకు తీసుకుంటున చర్యలను పోటీదారులు తెలుసుకుంటారు. ఈనెల 22 నుంచి పలు

పోటీలు జరుగుతాయి. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పోటీలకు గచ్చిబౌలి , హైటెక్స్ చుట్టుపక్కల మూడంచేలా భద్రత ఏర్పాటు చేశారు. దాదాపు 5 వేల మందికి పైగా పోలీసులను వివిధ ప్రాంతాలలో మోహరించారు. గ్రేహౌండ్స్ , ఆక్టోపస్, క్విక్ రియాక్షన్ బృందాలను స్టేడియం చుట్టూ మోహరించారు.

----MSL

**ప్రార్ధనలు:**

దేశ సైన్యాలకు మరింత ఆత్మ స్థైర్యం కల్గించాలని ప్రార్ధిస్తూ , రాష్ట్ర వ్యాప్తంగా ప్రముఖ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్ లోని బషీర్‌బాగ్ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి G.కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ... సైనికుల ధైర్యానికి మద్దతుగా ప్రత్యేక పూజలు , ర్యాలీలు నిర్వహించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉగ్రవాద నిర్మూలన లక్ష్యంగా పోరాడుతున్న సైనికులకు శక్తి ని, ఆత్మస్థైర్యాన్ని కలగాలనే ఆకాంక్షతో తాను పూజలు నిర్వహించినట్లు చెప్పారు.

(Soundbyte-Kishan reddy)

-MSL

**జర్నలిస్ట్ లు ర్యాలీ...**

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కుల మతాలకు అతీతంగా దేశ ఐక్యతను చాటుతూ వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఆపరేషన్ సిందూర్ కు మద్దతు తెలుపుతున్నారు. కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ లో భారత సైనికులకు జర్నలిస్ట్ లు మద్దతు తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. పాకిస్థాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. పాక్ జరిపిన కాల్పులలో వీరమరణం పొందిన జవాన్ లకు శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిముషాలు మౌనం పాటించారు.

పిటిసి, కరీంనగర్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**

అశ్వారావుపేట నియోజకవర్గంలో 37 కోట్ల రూపాయలతో నిర్మించనున్న 6 నూతన సబ్ స్టేషన్ ల నిర్మాణా నికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు.

PTC- B.KGM

వివాదాల పరిష్కారం కోసం మధ్యవర్తుల కేంద్రం

కుటుంబ తగాదాలు , ఆర్థిక విషయాలు లాంటి వివాదాల పరిష్కారం కోసం మధ్యవర్తుల కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి లీగల్ అథారిటీ రాష్ట్ర చైర్మన్ సుజోయ్ పాల్ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం 2023 లో తీసుకువచ్చిన కమ్యూనిటీ మీడియేషన్ చట్టంపై జిల్లా జడ్జి ఏంవి రమేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

పిటిసి, ఆసిఫాబాద్

ఎండ్

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం . తిరిగి సాయంత్రం 6 గంటల 20 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.